# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 54 | వరంగల్ | శుక్రవారం, 07 నవంబర్ 2025 | పేజీలు : 03





3 లో

## ఏసీబీ వలలో మరిపెడ ఏఈవో

- రూ.10 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన సందీప్



## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

- రైతులకు అండగా ప్రభుత్వం
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్
- స్టేషన్ ఘనపూర్, జాఫర్ ఘడ్ మండలాల్లో కలెక్టర్ పర్యటన


2


# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి

- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ శక్తి ప్రదర్శన
- ఇంటింట ప్రచారంలో మేయర్ విజయలక్ష్మి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి



**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ ప్రాంతం అభివృద్ధికి శ్రీకారం చుట్టాయి అని టి పి సి సి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి, హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం పార్టీ శ్రేణులు ఉత్సాహంగా ప్రచారం చేపట్టారు . జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని యూసుఫ్‌గూడ డివిజన్‌లోని వెంకటగిరి కాలనీ పరిసర ప్రాంతాల్లో కలిసి డోర్ టు డోర్ క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ హైదరాబాద్ అభివృద్ధి, పౌర సదుపాయాల బలోపేతం, మహిళా సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతర కృషి చేస్తోందని అన్నారు. నగర ప్రజలు ఈ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పట్ల విశ్వాసం చూపించి నవీన్ యాదవ్‌ని గెలిపించాలని, ఆయన గెలుపుతో జూబ్లీహిల్స్ అభివృద్ధి కొత్త దశలోకి ప్రవేశిస్తుంది, అని పిలుపునిచ్చారు.

టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల గురించి పార్టీ శ్రేణులు కలిసి పర్యటిస్తూ ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాల గురించి వివరించాలన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో అభివృద్ధి కొత్త ఊపందుకుందని, అదే శక్తిని జూబ్లీహిల్స్ ప్రజల సహకారంతో కొనసాగించాలి, అని అన్నారు.


WANTED

విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745







# ధాన్యం కొనుగోలు వేగవంతంగా జరగాలి

- రైతులకు అండగా ప్రభుత్వం
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్
- స్టేషన్ ఘనపూర్, జాఫర్ ఘడ్ మండలాల్లో కలెక్టర్ పర్యటన

**పాలకుర్తి వాణి, జనగామ:** విద్యార్థులు ప్రతి రోజు కాలేజ్ కి రావాలని, బాగా చదవి కేరిర్ లో సెటిల్ అవ్వాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బేషా షేక్ అన్నారు. గురువారం స్టేషన్ ఘనపూర్, జాఫర్ ఘడ్ మండలాల్లో కలెక్టర్ పర్యటించారు. స్టేషన్ ఘనపూర్ లోని ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ని సందర్శించి, కావలిసిన అదనపు వసతులపైన కాలేజ్ ప్రిన్సిపాల్, లెక్చరర్ లతో చర్చించారు. శివునిపల్లెలో ఐకేపీ ధాన్యం కేంద్రానికి వెళ్లి.. ఇప్పటివరకు కొనుగోలు అయిన ధాన్యం వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. వర్షాలు తగ్గినందున.. రైతులు వారి ధాన్యాన్ని ఆరబెట్టుకుని సిద్ధంగా ఉన్నట్లయితే కాంటాలు వేసి త్వరగా మిల్లులకు పంపాలన్నారు. జాఫర్ ఘడ్ మండలం టీ.బి తండాలో రైతు దర్కీయ వరి పంట పొలాన్ని కలెక్టర్ క్షేత్ర సందర్శన చేసారు. భారీ వర్షాల వల్ల సాగరం గ్రామ చెరువు నిండి .. ఇసుక మేటలు వేసిన పొలాలను క్షేత్ర సందర్శించారు. గ్రామ రైతులతో కూడా మాట్లాడి నష్ట పోయిన పంటల నమోదు పూర్తి చేసి ప్రభుత్వానికి ప్రతిపాదన పంపిస్తామని ధైర్యన్ని అందించారు. ఆర్డీవో వెంకన్న, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంబికా సోని, తహసీల్దార్, ఇతర మండల, గ్రామ అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సైబర్ నేరాలపై
# అవగాహన కార్యక్రమం

పాలకుర్తి వాణి, పెద్దవంగర: విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని పెద్దవంగర ఎస్సై చిలువేరు ప్రమోద్ కుమార్ అన్నారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8, 9 ,10 తరగతి విద్యార్థులకు సైబర్ నేరాలు, ఓటిపి మోసాలు, ఆర్థిక నేరాలు, AI మేధ మోసాలు, ఉద్యోగం పేరిట మోసాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ.. కొత్త పద్ధతుల ద్వారా సైబర్ క్రైమ్ జరుగుతుందని విద్యార్థులు గమనించాలని సూచించారు. అనుమానిత వ్యక్తులకు మనకు సంబంధించిన సమాచారం ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వద్దన్నారు. ఓటీపీలు వచ్చాయని వాటిని చెప్పాలని మనలను బోల్తా కొట్టిస్తారని చెప్పారు. అన్ని విషయాలను గమనించి అనుమానం ఉన్నట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఇంస్టాగ్రామ్, ఫేస్బుక్ లాంటి సామాజిక మాధ్యమాలు వాడవద్దన్నారు. అమ్మాయిలు ఇంటర్నెట్ కు దూరంగా ఉండాలని సూచించారు.బెట్టింగ్ ఆడవద్దన్నారు. రోడ్ ప్రయాణంలో హెల్మెట్ అవశ్యకత గురించి తెలియజేశారు. అత్యవసర పరిస్థితులలో 100 కు ఫోన్ చేయాలని సైబర్ నేరాలు జరిగినప్పుడు 1930 నంబర్ వినియోగించుకోవాలని సూచించారు.



# తహసీల్దార్‌ను కలిసిన భాజపా నాయకులు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** నూతన తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన ఏం శ్రీధర్ ని భారతీయ జనతా పార్టీ నాయకులు గురువారం కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. నాయకులు మాట్లాడుతూ.. పాలకుర్తి మండలంలో పట్టాదారు పాసుబుక్కులు రాక రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు దొంగరి మహేందర్, మండల అధ్యక్షులు మారం రవికుమార్, జిల్లా అధికార ప్రతినిధి కడుదుల నిరంజన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి దేవరాజు పాల్గొన్నారు.





## అడిషనల్ కలెక్టర్ పింకీస్ కుమార్
# ఆకస్మిక సందర్శన

**పాలకుర్తి వాణి, జనగామ:** జిల్లా అడిషనల్ కలెక్టర్, జిల్లా విద్యాశాఖాదికారి పింకేష్ కుమార్ బచ్చన్నపేట మండలంలోని కస్తూరిబా గాంధీ విద్యాలయాన్ని అకస్మాత్తుగా సందర్శించారు. మూడంతస్తులతో నిర్మించిన నూతన భవనాలను పరిశీలించారు. వరండాలో పూర్తిగా గ్రిల్స్ పెట్టాలని, విద్యార్థుల భద్రతకు అనుకూలంగా ఉండాలని ఇంజనీర్ లకు, కాంట్రాక్టర్ లకు సూచించారు. నూతన భవనం చుట్టూ మొక్కలు నాటి సుందరీకరణ చేయాలని పాఠశాల ప్రత్యేక అధికారిణికి సూచించారు. పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి విద్యార్థుల భవిష్యత్తుకు పునాదులు వేయాలని, ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించాలన్నారు. వచ్చే పదవ, ఇంటర్ వార్షిక పరీక్షల్లో మంచి ఫలితాల సాధనకు కృషి చేయాలని కోరారు. పాఠశాల స్టోర్ గదిని గమనించి కూరగాయలు, ఆహార సామాన్లను పరిశుభ్రంగా ఉంచాలని విద్యార్థుల ఆరోగ్యానికి ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. వారి వెంట AMO శ్రీనివాస్, GCDO గౌసియా బేగం, ఎంఇఓ వెంకటరెడ్డి, ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ డిఈ రవీందర్ , MPO మల్లికార్జున్ లు ఉన్నారు.





## జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో
# చెకుముకి టాలెంట్ టెస్ట్

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు అన్ని ఉన్నత పాఠశాలలు నేడు (7 నవంబర్) పాఠశాల స్థాయిలో చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించవలసిందిగా పాలకుర్తి మండల జనవిజ్ఞాన వేదిక కన్వీనర్స్ తాళ్లపల్లి నీలకంఠం, జె.శ్రీహరి తెలియజేశారు. మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నరసయ్య చె కుముకి సైన్స్ సంబరాల పోస్టర్లు ఆవిష్కరించారు. నరసయ్య మాట్లాడుతూ.. ప్రజల కోసం సైన్స్ ప్రగతి కోసం సైన్స్ స్వావలంబన కోసం సైన్స్ అంటూ గత కొన్ని సంవత్సరాల నుండి చెకుముకి టాలెంట్ టెస్ట్ విద్యార్థులలో సైన్స్ పట్ల అభిరుచిని మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా జనవిజ్ఞాన వేదిక కృషి చేస్తుందని అన్నారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో ఉపాధ్యాయులు సోమాని నాయక్ ,బాలాజీ ,కొండయ్య ,జ్ఞాన కుమారి, జసింతారాణి, సుగుణ దేవి ,మంజుల, కవిత పాల్గొన్నారు. పాఠశాల స్థాయిలో రేపు నవంబర్ 7న, మండల స్థాయిలో నవంబర్ 21 న, జిల్లా స్థాయిలో నవంబర్ 28న , రాష్ట్ర స్థాయిలో 12 డిసెంబర్ నుండి 14 వరకు టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తారు.





# కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు ప్రైవేట్ అధ్యాపకుల ఫోరం మద్దతు

## ▪ మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా వేర్వేరు వర్గాలు ముందుకు వస్తున్నాయి. ఈ క్రమంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని SR నగర్ పరిధిలోని వెంగళరావు నగర్ కాలనీలోని శ్రీ అమృత జూనియర్ కాలేజీలో, తెలంగాణ ప్రైవేట్ అధ్యాపకుల ఫోరమ్ ఆధ్వర్యంలో ప్రైవేట్ టీచర్ల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కీ గౌడ్, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సమావేశంలో ప్రైవేట్ అధ్యాపకుల ఫోరమ్ ప్రతినిధులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీనే విద్యారంగ అభివృద్ధికి కృషి చేసే నిజమైన శక్తి. ప్రైవేట్ టీచర్ల సమస్యలను గుర్తించి పరిష్కరించగల సమర్థ నాయకుడు నవీన్ యాదవ్. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ఇప్పటికే విద్యారంగంలో పలు సానుకూల చర్యలు చేపట్టింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ ని గెలిపించి కాంగ్రెస్ పార్టీకి బలం చేకూర్చుదాం అని తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ మాట్లాడుతూ ప్రైవేట్ అధ్యాపకుల వర్గం సమాజ నిర్మాణానికి మూలస్తంభం, ఈ వర్గం ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, పరిష్కరించడానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని అన్నారు. తెలంగాణలో విద్యారంగ సంస్కరణలు తీసుకువచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే, అని పేర్కొన్నారు. టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ విద్య, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం కృషి చేస్తుంది. నవీన్ యాదవ్ గెలిస్తే, జూబ్లీహిల్స్ ప్రజలు మాత్రమే కాదు, ప్రైవేట్ టీచర్ల వర్గం కూడా న్యాయం పొందుతుంది, అని పేర్కొన్నారు..ఈ సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కత్తి వెంకటస్వామి, ప్రైవేట్ అధ్యాపకులు స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.





# విజయశాంతితో కలిసి ఎమ్మెల్యే ప్రచారం

**పాలకుర్తి వాణి, హైదరాబాద్:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఉపఎన్నిక ప్రచారం జోరందుకుంది. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్సీ విజయశాంతితో కలిసి ప్రచారం నిర్వహించారు. కార్నర్ మీటింగ్ లో పాల్గొన్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు ఉత్సాహంగా ప్రచారంలో ఆమె పాల్గొన్నారు.

# ఏసీబీకి చిక్కిన మరిపెడ ఏఈవో



**పాలకుర్తి వాణి, మరిపెడ :** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో అగ్రికల్చర్ ఆఫీసర్ డి.పెల్లి సందీప్ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. రైతు బీమా ఫైల్ క్లియర్ కోసం రూ.10,000 లంచం డిమాండ్ చేయగా బాధిత రైతు ఏసీబీకి ఫిర్యాదు చేసాడు. దీంతో ఏసీబీ అధికారులు పక్కా ప్లాన్ తో ఏఈఓ సందీప్ ను పట్టుకున్నారు.



# ఘనంగా ఖుషి జన్మదిన వేడుకలు

## పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి

**పాలకుర్తి వాణి,హైదరాబాద్ :** ప్రముఖ పారిశ్రామికవేత్త, బీఆర్ఎస్ పార్టీ జనగామ జిల్లా నాయకులు బబ్బురి శ్రీకాంత్ గౌడ్ - రమాదేవి దంపతుల చిన్న కుమార్తె చిన్నారి రాగవితార (ఖుషి) జన్మదిన వేడుక హైదరాబాదులోని వారి నివాసంలో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చిన్నారితో కేకు కట్ చేయించి, కేక్ తినిపించి, అక్షింతలు వేసి ఆశీర్వదించారు. రాగవితారకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో ఆరోగ్యంగా, ఆనందంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి పలువురు కార్పొరేటర్లు, రాజకీయ పార్టీ నాయకులు, పరిశ్రమల ప్రతినిధులు, సన్నిహితులు హాజరై చిన్నారిని ఆశీర్వదించి, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

# సైబర్ మోసాలకు జాగ్రత్త

### విద్యార్థులకు పోలీసుల అవగాహన సదస్సు

### మోసపోతే వెంటనే 1930కి కాల్ చేయాలని సూచన



**పాలకుర్తి వాణి, భీమదేవరపల్లి :** సైబర్ నేరాలపై విద్యార్థుల్లో అవగాహన పెంచి మోసాల నుంచి రక్షించేందుకు ముల్కనూర్ పోలీసుల ఆధ్వర్యంలో కొత్తకొండలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి సిఐ పులి రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఇంటర్నెట్, మొబైల్ యాప్స్, సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న మోసాలకు ఎవరూ బలికాకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బ్యాంకింగ్ లింకులు, OTPలు, అజ్ఞాత ఫోన్ కాల్స్ ద్వారా వ్యక్తిగత వివరాలు చెప్పరాదని హెచ్చరించారు. చిన్న నిర్లక్ష్యం పెద్ద నష్టానికి దారితీస్తుందని పేర్కొన్నారు. సదస్సులో పోలీసు సిబ్బంది సైబర్ మోసాల తాజా విధానాలను వివరించారు. “ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలి” అని సూచించారు. ఈ కార్యక్రమంలో ముల్కనూర్ ఎస్ఐ రాజు, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీకాంత్, సిబ్బంది, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341